గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.రాజశేఖర్ రెడ్డి

రిట్ పిటిషన్ సంఖ్య.56/2015

**ఉత్తర్వు:**

పిటిషనర్ల తరపున న్యాయవాది యొక్కయు. ప్రభుత్వ న్యాయవాది, పంచాయతీ రాజ్ (తెలంగాణ), ప్రభుత్వ న్యాయవాది, రెవెన్యూ (తెలంగాణ) మరియు ప్రభుత్వ న్యాయవాది, హోం (తెలంగాణ) యొక్కయు వాదనలు విన్నాను.

2. పిటిషనర్ వ్యధ ఏమిటంటే, సంఖ్య. ఎపి.24ఎవి 8755–ఎపి24ఏవి 8761, ఎపి22వై 7253, టి.ఎస్.05 యుఎ 2423–టి.ఎస్.05యుఎ 2424, ఎపి.28టి.సి. 9283, కెఎ.07ఎ 2414, ఎపి 29యు 8913, ఎపి 28టిఇ 1599, ఎపి 28టిఇ 5688, ఎపి28టిఇ 1188,ఏపి 22 టిఏ 0819 మరియు ఎపి 28టిఇ 4059 సంఖ్య గల వాహనములను 4 నుండి 17 సంఖ్య గల ప్రతివాదులు, చట్టములోని విధానమునను సరించకుండా, స్వాధీనము చేసికొనిరి.

3. ఇటువంటి పరిస్థితులలోనే, ఈ కోర్టు వారు రిట్ పిటిషన్ సంఖ్య. 12485/2014ను తేది.24-04-2014 నాడు పరిష్కరిస్తూ, కొన్ని ఆదేశాలిచ్చిరని ఇరువురు న్యాయవాదులు అంగీకరించి, ప్రస్తుత కేసు కూడా అట్టి తీర్పుకు లోబడినదని తెలిపిరి.

4. అట్టి తీర్పును అనుసరించి, ఈ రిట్ పిటిషన్ ను పరిష్కరించిరి. మరియు తేది. 17-12-2003 నాడు జారీ చేసిన జి.ఓ.ఎమ్.ఎస్.సంఖ్య.186లో సవరణ చేయబడిన నిబంధన 9-క్యూ(1) (i) మరియు (ii) నిబంధన 9-క్యూ(6)తో జత పర్చిన ప్రకారము పిటిషనర్లు దరఖాస్తులను, వారి వాహనములను స్వాధీనము చేసుకున్న అధికారులకు సమర్పించవలెనని పిటిషనర్లను ఆదేశించిరి. మరియు అట్టి అధికారులు ఆ దరఖాస్తును

అందుకొనిన  తేది నుండి మూడు రోజులలోగా, ఆ వాహనములు మొదటిసారి, మరియు రెండవ సారి నేరము చేయుటకు ఉపయోగించిరెమో అని పరీక్షించి, ఒకవేళ వాటిని ఉపయోగించినట్లయితే, విధించబడిన అపరాధ రుసుము చెల్లించిన తరువాత ఆ వాహనములు విడుదల చేయవలెనని, అధికారులను ఆదేశించిరి.  ఒకవేళ, ఆ వాహనములు నేరము చేయుటలో మూడు సార్లు లేక అంతకంటే ఎక్కువ సార్లు ఉపయోగించితే, నిబంధన 9-క్యూ(6) ప్రకారము వాహన యజమానులు బాండ్ పత్రములు సమర్పించిన తరువాత సంబంధిత అధికారులు, వాహనములను కోర్టువారు సూచించిన సమయములో యజమానులకు అప్పగించాలని ఆదేశించబడిరి.

5. ఉత్తర్వు జారీ చేసిన ప్రకారము మొత్తము ప్రక్రియ పిటిషనర్లు వారి విన్నపములను సమర్పించిన తేది నుండి మూడు రోజులలోగా పూర్తికావలెను. మరియు నిబంధన 9-క్యూ(1)(i) పరిధిలోకి వచ్చు కేసులలో, విధించబడిన అపరాధ రుసుము చెల్లించగానే వాహనములను విడుదల చేయుటకు తగిన చర్యను తీసుకోవలెను. తక్కిన కేసులలో, నిబంధన 9-క్యూ(6) యొక్క షరతుల ప్రకారము బాండ్ పత్రములు సమర్పించవలెను.

6. ఆ ప్రకారముగా, రిట్ పిటిషన్ పరిష్కరించబడెను. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు. ఇతర పిటిషన్లు, ఏదైనా పెండింగ్ లో ఉంటే,  అవి ముగించడమైనది.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _

ఎ. రాజశేఖర్ రెడ్డి, న్యాయమూర్తి

తేదీ: 07-01-2015.